
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జిల్లాలో 74 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- మార్చి 31 వ తేదీ అర్ధరాత్రి తో ముగియనున్న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు
- ఏప్రిల్ 1 వ తేదీ మధ్యాహ్నం 1 గంట తరువాత రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం
- జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 31, ప్రభాతవార్త** జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 74 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 3916 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. సోమవారం అర్థరాత్రి తో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు ముగుస్తాయన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట తరువాత యదావిధిగా రబీ సీజన్‌కు సంబంధించిన కొనుగోలు ప్రక్రియ ప్రారంభించ బడుతుందన్నారు. ఈ విషయాన్ని రైతులందరికీ తెలియజేసి ఏ విధమైన అంతరాయం లేకుండా అధికారులు చూడాలని జెసి తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మార్చి31, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 53.374టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 300, పెన్నా డెల్టాకు 330 , కండలేరు వరద కాలువకు100 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.914 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# కాకాణి అరెస్టుకు సర్వం సిద్ధం

## వైసిపి శ్రేణుల్లో ఉత్కంఠ



**పొదలకూరు, మార్చి 31, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఎట్టకేలకు అరెస్టు చేసేందుకు రంగం సిద్ధమైనట్టు విశ్వసనీయంగా అందుతున్న సమచారం. గత వారం రోజుల నుంచి కాకాణి అరెస్టుకు పుకార్లు, షికార్లు చేశాయి. ఈ నేపథ్యంలో వైసిపి శ్రేణులు కాకాణి నివాసం వద్దకు భారీ ఎత్తున చేరుకుని కాకాణి నివాసం చుట్టూ మొహరించారు. విషయం పసిగట్టిన కాకాణి ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. బెయిల్ విచారణ వాయిదా పడడంతో ఈ సమయంలో కాకాణి అరెస్టు చేయాలని పోలీసు యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన రంగం సిద్ధం చేసింది. గత రెండు రోజుల క్రితం కాకాణి గోవర్ధన్ రెడ్డి హైదరాబాద్‌కు తన కుటుంబ సభ్యులను కలిసేందుకు వెళ్లి ఉగాది పర్వదినాన్ని ఆయన నివాసంలో చేసుకుంటూ అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైసిపి సోషియల్ మీడియాలో విడుదల చేశారు. కానీ కాకాణి పరారైయ్యారని వార్తల్ని కొన్ని ఛానల్‌లో వంధంతులు సృష్టించాయి. ఇదిలా ఉంటే హైదరాబాదులోనైనా ఖచ్చితంగా అరెస్టు చేయాలనే దృడ సంకల్పంతో పోలీసులు ఇందుకు సంబంధించి అన్ని అనుమతులను పొంది కాకాణి అరెస్టు కోసం ప్రయాణమై హైదరాబాద్ చేరినట్టుగా సమాచారం. ఇందుకోసం ముందుగానే కాకాణి నివాసం వద్ద పోలీసులు సోమవారం పోలీస్ విచారణకు హాజరు కావాలని గోడలకు నోటీసులు అంటించారు. ఇదిలా ఉంటే సోమవారం అర్ధరాత్రి లోపు కాకాణిని అరెస్టు చేయాలనే తెలుగుదేశం పార్టీ హై కమాండ్ పట్టుపట్టినట్లు ఈ మేరకు విస్తృత్తంగా గాలింపులు చేస్తున్నట్లు తెలుస్తుంది. పొదలకూరు మండలం ఇరువురు గ్రామ సమీపంలో రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్జ్ తరలించారని నిబంధనలకు విరుద్ధంగా త్రవ్వకాలు చేపట్టారని అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ సామాన్లు భారీగా లభించడంతో ఈ కేసు నమోదైంది. ప్రస్తుతం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి గతంలో మంత్రిగా కాకాణి ఉన్న సమయంలోనే భారీ అవినీతి దోపిడి జరుగుతుందని గగ్గోలు పెట్టారు. తదుపరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాకాణిని ఈ కేసులో ముద్దాయిగా చేర్చారు. ఈ విషయమై ఇటీవల జిల్లా అంతటా చర్చనీయాంసంగా మారింది. ఏది ఏమైనప్పటికి కాకాణి అరెస్టు కాయమని తెలుస్తుంది.

## వక్ఫ్ అమ్మెండ్మెంట్ బిల్ పై చంద్రబాబుతో చర్చిస్తున్నాం

- కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తాం
- ముస్లింల మనోభావాలు దెబ్బతినే అంశాలను చంద్రబాబు ప్రోత్సహించరు
- ముస్లిం సమాజం పై తెలుగుదేశం పార్టీ ఈగ కూడా వాలనివ్వదు
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 31, ప్రభాతవార్త** రంజాన్ పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాలోని ఈద్గా నందు జరిగిన ఈద్‌కి నమాజ్ లో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి కోసం ప్రపంచ హితం కోసం 30 రోజులు కఠోర ఉపవాస దీక్షలు ఉండి ప్రపంచ దేశాలన్నీ ప్రజల కోసం ప్రార్థనలు చేశాయని తెలిపారు. మయన్మార్, ఇండోనేషియాలో వచ్చిన భూకంపాలు మనం చేసిన పాపాల మూలానేనని అన్నారు. ప్రపంచంలో మతకలహాలు ఎక్కువైపోయాయని, ఒకరి వ్యక్తిగత జీవితాల్లో మరొకరి జోక్యం ఎక్కువైపోయిందని పేర్కొన్నారు. వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు పై చంద్రబాబుతో చర్చిస్తున్నామని, ముస్లిం సమాజంపై ఈగ కూడా వాల్లకుండా చూసుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. ముస్లింలను రక్షించుకునే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారని అన్నారు. వక్ఫ్ బిల్లు యొక్క అమెండ్మెంట్‌లు పూర్తిగా బయటకు రాలేదని, ముస్లింల మనోభావాలు దెబ్బతినే అంశాలను చంద్రబాబు ప్రోత్సహించరని వెల్లడించారు. చంద్రబాబుతో మరోసారి మాట్లాడి వక్ఫ్ అమ్మెండ్మెంట్ బిల్ గురించి కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావాలో తీసుకొస్తామని భరోసా కల్పించారు.

# ఇంటర్ విద్యా వ్యవస్థలో సరికొత్త సంస్కరణలుప్రారంభం

### నేటినుండి జూనియర్ కళాశాలల పునః
### ఏప్రిల్ 24 నుండి వేసవి సెలవులు
### ఆర్ ఐ ఓ ఆదూరి శ్రీనివాసులు వెల్లడి



**నెల్లూరు , మార్చి 31 ప్రభాతవార్త విద్య** : 1969 వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ ఏర్పాటైనప్పటి నుండి, ఇప్పటివరకు చేపట్టనటువంటి భారీ సంస్కరణలను ప్రభుతం ఈ ఏడాది నుండి అమలు చేయనుందని ఇందులో భాగంగా 2025,26 విద్యా సంవత్సరానికి నేటి నుండి జూనియర్ కళాశాలలు పునఃప్రారంభం కానున్నాయని ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఒ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. 2020 జాతీయ విద్యావిధానం, 2023 జాతీయ పాఠ్యప్రణాళికా చట్రాలను అనుసంధానం చేస్తూ, ప్రజాస్పందనను పరిగణలోకి తీసుకొని, అభ్యసన సామర్ధ్యాన్ని, వివిధ విభాగాల నుండి నేర్చుకోవడాన్నీ పెంచుకొని, జాతీయస్థాయి ప్రమాణాలతో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడానికి ఈ సంస్కరణలను రూపొందించడం జరిగిందానారు. కోరుకున్న సబ్జెక్టులను ఎంపిక చేసుకోవడం, అనవసర విషయాల్ని తగ్గించు కోవడం, విద్యార్థుల్ని ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడం ఈ సంస్కరణల లక్ష్యమన్నారు. విద్యాసంవత్సరంలో పనిదినాలు, పనిగంటలు పెంచడం, నూతన సిలబస్‌ను రూపొందించడం, ఐచ్ఛిక, అదనపు సబ్జెక్టుల ఎంపిక ద్వారా కొత్త సబ్జెక్టు గ్రూపులను ప్రారంభిం చడం, సబ్జెక్టుల గరిష్ట మార్కుల విధానంలో మార్పులు చేయడం ఈ సంస్కరణల్లో ముఖ్య ఉదేశ్యమన్నారు.

**2025 26 అకడమిక్ షెడ్యూలు :** గతంలో లాగా జూనియర్ కళాశాలల్ని జూన్ మొదటి వారంలో కాకుండా, ఈ విద్యాసంవత్సరం నుండి నేటి నుండే ప్రారంభించి, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఏప్రిల్ 23 వరకు తరగతులు నిర్వహిస్తారు. ఏప్రిల్ 24 నుండి జూన్ 1 వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించి, మళ్లీ జూన్ 2నుండి మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు కళాశాలలు పునఃప్రారంభించడం జరుగుతుందని, ఏప్రిల్ 7వతేదీ నుండి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు, తరగతులు కూడా ప్రారంభించి, మరుసటి సంవత్సరం మార్చిలో కాకుండా ఫిబ్రవరి నెలలోనే పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నామన్నారు.

**నూతన సిలబస్ రూపకల్పన :** 2012 13 విద్యా సంవత్సరంలో రూపొందించిన మొదటి సంవత్సరం సైన్స్ సబ్జెక్టు సిలబస్, 2014 15 లోని ఆర్ట్స్, 2018 19 లోని లాంగ్వేజెస్ సిలబస్‌ను మార్చి 2025 26 నుండి అన్ని మొదటి సంవత్సరం సబ్జెక్టుల లో కొత్త సిలబస్‌ను రూపొందించడం జరి గిందని, ఈ సబ్జెక్టులలో రెండవ సంవత్సరం సిలబస్‌ను వచ్చేవిద్యా సంవత్సరం మార్చనున్నారని తెలిపారు.

**కొత్త సబ్జెక్టు కాంబినేషన్ల ఏర్పాటు :** ప్రథమ, ద్వితీయ భాషలతో బాటు ప్రస్తుతం అమలులో ఉన్న 4 సబ్జెక్టుల సైన్సు, 5 సబ్జెక్టుల ఆర్ట్స్ విభాగాల వ్యవస్థను ప్రక్షాళనం చేసి, నూతనంగా MBiPC కాంబినేషన్ ను ప్రవేశ పెట్టడం జరిగిందాని అదే విధంగా ప్రథమ భా షగా ఇంగ్లీషును అందరికీ వర్తింప జేస్తుండగా, ద్వితీయ భాష కొరకు ప్రస్తుతమున్న 10 భాషల స్థానంలో అదనంగా సైన్స్, ఆర్ట్స్ గ్రూపు లలో మరో 14 సబ్జెక్టులను ప్రతిపాదిస్తూ, విద్యార్థికి ఎంపిక చేసుకునే అవకాశం విస్తృతం చేశారు. ఇక గ్రూపు సబ్జెక్టుల విషయానికొస్తే, MPCగ్రూపువారికిఅదనంగాబయాలజీని, BIPC వారికి అదనంగా మేథమెటిక్స్ సబ్జెక్టును ఎంపిక చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. MBiPC చదువుకుని JEE , NEET పరీక్షలకు హాజరయ్యే అవకాశాన్ని కల్పించటం జరుగుతుందనారు.

**సబ్జెక్టు మార్కుల పునర్విభజన :** మేథమేటిక్స్ లోని A ,B పేపర్లను కలిపి ఒక పేపరుగామార్చడం, బాటనీ, జువాలజీలను కలిపి బయాలజీగా మార్పు చేయడం, అదనపు సబ్జెక్టుల విధానాన్ని ప్రవేశపెట్టడంవల్ల, ఆయాసబ్జెక్టుల్లోని మార్కులను పునర్విభజన చేయడం జరిగిందన్నారు.

**ప్రశ్నాపత్రాల రూపకల్పనలో మార్పులు :** ప్రస్తుతం అమలులో ఉన్న 2,4,8 మార్కుల విధానాన్ని కొనసాగిస్తూనే, ప్రతి సబ్జెక్టులో దాదాపు 10 శాతం 1 మార్కు ప్రశ్నలు ఉండే విధంగా ప్రశ్నా పత్రాన్ని రూపొందించనున్నామని, దీనివల్ల ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు, జాతీయస్థాయి పోటీ పరీక్షలకు మధ్య నున్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యా విధానాన్ని సమూలంగా సంస్కరించి, ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల్ని జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి, రాష్ట్ర మానవ వనరుల, విద్య సఖ శాఖా మాత్యులు నారా లోకేష్, ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృత్తికా శుక్ల చేస్తున్న ప్రయత్నాలకు, క్షేత్రస్థాయిలో అన్నియాజ మాన్యాలకుచెందిన జూనియర్ కళాశాలల ప్రిన్సి పాళ్ళు, లెక్చరర్లు, ఇతర సిబ్బంది సహకరించాలని కోరారు.

## తురిమెర్ల - దగదర్తి పైడేరు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన



**దగదర్తి, మార్చి31, ప్రభాతవార్త** దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశానుసారం తురిమెర్ల గ్రామ పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి రూ.3కోట్లతో తురిమెర్ల-దగదర్తి పైడేరు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీటి సంఘ అధ్యక్షులు అల్లం రాధయ్య, ప్రతాప్, చెన్నూరు నీటి సంఘ అధ్యక్షులు పాపన మల్లిఖార్జునరెడ్డి, చల్లా శ్రీహరి, మిండా వెంకటేశ్వర్లు, పందిళ్ళ సుధాకర్, గోపాల్ చంద్ర, గట్టాల కొండయ్య, మేకల శీనయ్య, డేగ శీనయ్య, చెంచు కృష్ణయ్య, మబ్బు శ్రీనివాసులు, తాళ్లూరు వెంకటేశ్వర్లు, పిలం సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తోపుడు బండ్లు పంపిణీ చేసిన రమాదేవి



**నెల్లూరు, మార్చి31, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని గోమతీనగర్‌లో ఉన్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో పేదలకు తోపుడు బండ్లని మంత్రి నారాయణ సతీమణి రమాదేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు వ్యాపారాల కోసం సహాయం కోరిన కార్యకర్తలకి ఆర్థిక చేయూత అందజేయడమే మంత్రి నారాయణ ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సూచనలతో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి మంత్రి నారాయణ ఆర్థిక చేయూత అందిస్తున్నారని తెలిపారు. తోపుడు బండ్లు బాడుగగా తీసుకొని వ్యాపారాలు చేసే వారికి మంత్రి నారాయణ అండగా నిలవాలని సంకల్పించారని రమాదేవి వెల్లడించారు. నారాయణ తన సొంత నిధులతో విడతల వారీగా తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్నారని వివరించారు. ఈ విడతలో 15 మంది పేదలకు బండ్లు పంపిణీ చేయటం జరిగిందని తెలియజేశారు. ఎన్నికలు అయిపోయాయి, గెలిచేశాము అని నారాయణ అనుకోలేదని, ఎన్నికల్లో శ్రమించిన వారికి అండగా నిలవాలని ఆయన భావించారని ఆమె తెలిపారు. కార్యకర్తలకు ఏడాదికి 10 కోట్ల రూపాయలు సొంత నిధులు కేటాయిస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట మీద నిలబడ్డారని, సహాయం కోరిన కార్యకర్తలకు చిరువ్యాపారాలు చేసుకునేందుకు విడతల వారీగా ఆర్థిక సహకారం అందిస్తున్నారని చెప్పారు. ఈ విడతలో 42 మంది కార్యకర్తలకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందన్నారు. నగర సమగ్రాభివృద్ధి కోసం నారాయణ అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకొనేందుకు పరితపిస్తున్నారన్నారు. టీడీపీ మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## రంజాన్ ఈద్‌ఉల్‌ఫితర్ నమాజ్ ప్రార్ధనలకు హాజరైన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :** నెల్లూరు విఆర్సి గ్రౌండ్స్‌లో 4 వేల మంది ముస్లిం సోదర సోదరీమణులతో ఉదయం 7.15కు ప్రారంభం అయిన రంజాన్ ఈద్‌ఉల్‌ఫితర్ నమాజ్ ప్రార్ధనల కార్యక్రమానికి వైయస్ఆర్సీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. వైసిపి 42వ డివిజన్ అధ్యక్షులు అబ్దుల్‌మస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పలువురు ముస్లిం సోదరులు, నాయకులను కలుసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి ప్రార్ధనలకు హాజరైన ముస్లిం సోదరులకు శీతల పానీయాలు అందజేశారు.

# కొబ్బరి బోండాల వ్యర్థాలు.. నిర్లక్ష్యంతో అనర్థాలు

## పట్టించుకోని అధికారులు



**కోవూరు, మార్చి 31 ప్రభాతవార్త** : ప్రస్తుతం వేసవి వచ్చిందంటే ఎటు చసినా కొబ్బరి బోండాల వ్యాపారం జోరుగా సాగుతోంది. అమ్మకాలు పూర్తయిన తర్వాత తాగేసిన బోండాలను రోడ్డుపైన , పంట కాలువల గట్లపై నిర్లక్ష్యంగా పోసి వెళ్లిపోతున్నారు. కోవూరు పట్టణ పరిధిలోని జాతీయ రహదారి, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వేగూరు కాలువ ప్రాంతంలో రహదారి సమీపంలో పంట కాలువల గట్లపై ఈ కొబ్బరి బోండాలను గుట్టలు గుట్టలుగా పోస్తున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహన చోదకులు చీకట్లో బోండాలపై ఎక్కించి అదుపు తప్పి పడిపోతున్నారు. దీంతో పాటు ఈ బోండాల వ్యర్థాలు కాలువల్లోకి చేరి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఈ ప్రాంతంలో ఉన్న కొబ్బరి బోండాల వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## భక్తిశ్రద్ధలతో రంజాన్






**కోవూరు, మార్చి 31 ప్రభాతవార్త :** కోవూరులోని ఈద్గా మైదానంలో సోమవారం రంజాన్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద షమీమ్ ఇమామ్ మాట్లాడుతూ ఉపవాసంలో ఆకలి దప్పులతో మనిషిని బాధించడం ఇస్లాం ఉద్దేశం కాదని, పేద వాడి ఆకలి బాధలు తెలుసుకోవడమే ఇస్లాం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. సక్రమ మార్గంలో నడుచుకుంటూ దేవుని మంచి భక్తి విశ్వాసం కలవరికి వారి కర్మానుసారం పవిత్రమైన జీవితం ప్రసాదించబ డుతుందన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, దార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అన్నారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ రఫీ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలోనే పరమ పవిత్రమైన దివ్య కురాన్ గ్రంథం ఆవిష్కరించిందన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గౌస్ బాషా, ముస్లిం సోదరులు ఉన్నారు.

## గిరిజనుల కోసం స్పెషల్ ఆధార్ డ్రైవ్



**కోవూరు, మార్చి 31 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇటీవల కాలంలో ఆధార్ కార్డు లేని గిరిజన కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వారందరికీ ఏప్రిల్ 2వ వారంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో ఆధార్ కార్డు అందిచేందుకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు అందాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు ఉండాల్సిన పరిస్థితి. అయితే గిరిజనులు కేవలం బర్త్ సర్టిఫికెట్ లేని కారణంగా అనేకమంది పొందలేకున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కోవూరు ఎమ్మెల్యే సూచనలతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఆధార్ కార్డు లేని 264 మందిని గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ ఆధార్ కార్డులు అందించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోవూరు మండలంలోని పడుగుపాడు, లేగుంటపాడు సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సేవలు కూడా ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

## ముస్లిం సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం



**కోవూరు, మార్చి 31 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో సోమవారం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన ప్రార్థనల్లో టీడీపీ సీనియర్ నాయకుడు తిరుమూరు అశోక్‌రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు, తదితరులు ఉన్నారు.

## భారీ స్థాయిలో మజ్జిగ చలివేంద్రం



**కోవూరు, మార్చి 31 ప్రభాతవార్త :** కోవూరులోని ఈద్గా మైదనం ప్రాంగణంలో సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ షేక్ గౌస్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈద్గాకు వచ్చిన భక్తులతో పాటు ప్రజలు కూడా వందలాది మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఈ రంజాన్ పర్వదినం సందర్భంగా తన దాతృత్వాన్ని చాటుకోవడం పట్ల గౌస్‌బాషాను ముస్లిం మత పెద్దలు, అసోసియేషన్ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

## కిమ్స్‌హాస్పటల్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ గిరినాయుడు జన్మదిన వేడుకలు



**సంగం మార్చి 31 ప్రభాతవార్త :** తెలుగుదేశం నాయకులు,కిమ్స్ హాస్పటల్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ తాళ్లూరు గిరినాయుడు జన్మదిన సందర్భంగా సంగం మండలం జెండాదిబ్బ టిడిపినాయకులు నెల్లూరు పెంచలయ్య, పర్వాతల వెంకటరత్నం, కంచర్లనారాయణ,కోసూరు ఈశ్వరయ్య, అత్తిపాటి కృష్ణయ్య, నెల్లూరు వెంకటరత్నం, షేక్ జబ్బార్, తాళ్లూరు కిషోర్, పటాన్ ఫయాజ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బిల్‌పై చంద్రబాబుతో చర్చిస్తున్నాం

**– కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తాం**

**– మనోభావాలు దెబ్బతినే అంశాలను చంద్రబాబు ప్రోత్సహించరు**



**నెల్లూరు, మార్చి31, ప్రభాతవార్త–వైద్యం :** వక్ఫ్ బిల్లుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చిస్తున్నామని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ వెల్లడించారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని బారా షహీద్ దర్గాలోని ఈద్గా నందు జరిగిన ఈ ద్ కి నమాజ్‌లో ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి కోసం ప్రపంచ హితం కోసం 30 రోజులు కఠోర ఉపవాస దీక్షలు ఉండి ప్రపంచ దేశాలన్ని ప్రజల కోసం ప్రార్థనలు చేశాయని తెలిపారు. యమన్మార్, ఇండోనేషియాలో వచ్చిన భూకంపాలు మనం చేసిన పాపాల మూలానేనని అన్నారు. ప్రపంచంలో మతకలహాలు ఎక్కువైపోయాయయని, ఒకరి వ్యక్తిగత జీవితాల్లో మరొకరి జోక్యం ఎక్కువైపోయిందని, పేర్కొన్నారు. వక్ఫ్‌అమెండ్మెంట్ బిల్లుపై చంద్రబాబో చర్చిస్తున్నామని, ముస్లిం సమాజంపై ఈగ కూడా వాల్లకుండా చూసుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. ముస్లింలను రక్షించుకునే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారని అన్నారు. వక్ఫ్ బిల్లు యొక్క అమెండ్మెంట్‌లు పూర్తిగా బయటకు రాలేదని, ముస్లింల మనోభావాలు దెబ్బతినే అంశాలను చంద్రబాబు ప్రోత్సహించరని వెల్లడించారు. చంద్రబాబుతో మరోసారి మాట్లాడి వక్ఫ్ అమ్మెండ్మెంట్ బిల్ గురించి కేంద్ర ప్రభుత్వం పై ఎలాంటి ఒత్తిడి తీసుకురావాలో తీసుకొస్తామని భరోసా కల్పించారు.

## బిజ్జంపల్లిలో ముస్లింల నిరసన



**ఉదయగిరి, మార్చి31, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ ప్రార్థనల అనంతరం సోమవారం మండల పరిధిలోని బిజ్జంపల్లి గ్రామ ఈద్గా దగ్గర ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్‌బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా వారు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఇమాములు, మొశానో, ఆవాజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని కోసం స్వయంగా వచ్చిన శాసనసభ్యులు



**ఉదయగిరి, మార్చి31, ప్రభాతవార్త :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మరొకసారి తన అభిమానుల పట్ల కార్యకర్తల పట్ల ప్రేమను చాటుకున్నారు. గత పది రోజుల క్రితం అంబటి మస్తానయ్య అనే సిమెంటు ఉపకరణాల దుకాణం నడిపే వ్యక్తి శాసన సభ్యులు కాకర్ల సురేష్‌కు ఫోన్ చేసి ఎన్నికలకు ముందు తనతో భాగా మాట్లాడేవారని తన చేత్తో కాఫీ తాగే వారిని ఆ తర్వాత తన దగ్గరికి రావడం మానేశారని తన దగ్గర కాఫీ తాగడం లేదని ఫోన్ చేసి బాధపడ్డారు. పని ఒత్తిడి వల్ల రాలేక పోయాను కానీ లేకపోతే ఎందుకు రాను అర్థం చేసుకో అట్టు ఫోన్లో సమాధానం ఇచ్చిన శాసనసభ్యులు కాకర్ల సురేష్ సోమవారం రంజాన్ ప్రార్థనల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన అంబటి మస్తాన్ దగ్గరకు స్వయంగా వెళ్లారు. శాసనసభ్యుని చూడగానే సంతోషం వ్యక్తం చేసిన అంబటి మస్తాన్ శాసనసభ్యులు సురేష్‌ను శాలువాతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ బయన్న తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరుల, అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తా

**– ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతా**

**– ఉదయగిరిలోని ఈద్గా మసీదులో రంజాన్ ఈద్ ఉల్ పీతర్ నమాజ్ ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**ఉదయగిరి,మార్చి31, ప్రభాతవార్త :** ముస్లిం సోదరుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని అదే విధంగా ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుతానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరిలోని ఈద్గా మసీదులో జరిగిన రంజాన్ ఈద్‌ఉల్ పీతర్ నమాజ్ ప్రార్థనలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమత ఐక్యమత్యం సద్భావన సర్వ మానవ సమతకు ప్రతీక రంజాన్ పర్వదినం అని తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం అంతా ముస్లిం సోదరులందరూ నెల రోజుల పాటు నియమ నిష్టలతో కఠోర ఉపవాస దీక్షలతో అల్లాహ్ ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం గొప్ప విషయం అన్నారు. అల్లాహ్ రక్షణ కరుణ పొందుటకు రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ పేద ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్న దానిలో ఎంతో కొంత సహాయం చేస్తూ సేవా దృక్పథాన్ని చాటుతూ రంజాన్ పండుగను జరుపుకుంటారన్నారు. రంజాన్ పర్వదినంలో ముస్లిం సోదరుల కుటుంబాలలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వెల్లి విరియాలని అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అందరూ ఐక్యమత్యంతో కుల మతాలకు అతీతంగా సోదర భావాలతో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అదే విధంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, నా ముందు ఉన్న లక్ష్యాలను చేరకుంటానని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులందరికి మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, శీతల పానీయాలను కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా ట్రస్టు చైర్మన్ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందజేశారు. ఎస్‌కే రియాజ్ నివాసంలో ఎమ్మెల్యే రంజాన్ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు కూటమి నేతలు తదితరులు ఉన్నారు.

## రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోండి

**– ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మేకపాటి**



**ఉదయగిరి, మార్చి31, ప్రభాతవార్త :** నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించే రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆయన తనయుడు యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 30 రోజులు ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా జరుపుకునే రంజాన్ పండుగను కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. పండుగను పురస్కరి ంచుకుని వారికి ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలిగేలా చూడాలని అల్లాహ్ ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గిరిజన యువకుడి అంత్యక్రియలకు ఆర్ధిక సహాయం



**మనుబోలు మార్చి 31 ప్రభాతవార్త :** మనుబోలు చంద్రమౌళినగర్ గిరిజన కాలనీకి చెందిన కాంకూరు చిన్నయ్య (48) హార్ట్‌స్ట్రోక్ కారణంగా ఆదివారం మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలకు టిడిపి గ్రామ కమీటి అద్యక్షులు సాని వెంకటరమణయ్య తనవంతు ఆర్ధిక సహాయంగా నగదు అందజేశారు. వెంకటరమణయ్య గిరిజనులకు చిన్న కష్టం వచ్చిన తనవంతు సహాయం అందించడానికి ముందుంటారని ఆ కాలనీ వాసులు ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట టిడిపి సర్వేపల్లి తెలుగు యువత అద్యక్షులు శివుడు రాజాగౌడ్ ,రావుల జితేంద్ర గౌడ్ తదితరులున్నారు.

## చేజర్లలలో ఘనంగా గిరినాయుడు జన్మదిన వేడుకలు



**చేజర్ల మార్చి 31 ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పటల్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ తాళ్లూరు గిరినాయుడు జన్మదిన వేడుకలు చేజర్లలలో టిడిపినాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్లలలో తెలుగుదేశం పార్టీనాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, టిడిపి మండలాద్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, ఆద్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే పార్టీనాయకులకు కార్యకర్తలకు కేకు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీనాయకులు బోదళ్ళ వీరరాఘవరెడ్డి గిరినాయుడ్ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా గంగమ్మ తల్లి గ్రామోత్సవం



**మనుబోలు మార్చి 31 ప్రభాతవార్త :** స్థానిక గంగమ్మ దేవస్థానంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వది నాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణ బాణా సంచా మేళతాళల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సవాన్ని మనుబోలు యాదవ సంఘం వారు నిర్వహించారు. ఈకార్యక్రమానికి బొమ్మిరెడ్డి పార్థీశ్వర్‌రెడ్డి, షాలిని, బొమ్మిరెడ్డి చైతన్యరెడ్డి, హర్షవర్ధని దంపతులు ఉభయకర్తలుగా వ్యవహారించారు. గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## పండుగ రోజు అందరూ సంతోషంగా ఉండాలి



**ఉలవపాడు, మార్చి31, ప్రభాతవార్త :** పవిత్రమైన రంజాన్ పండుగ రోజు అందరూ సంతోషంగా ఉండాలని, ఆర్థిక ఇబ్బందులతో పండుగ రోజు ఎవరు బాధపడకూడదన్న ఉద్దేశంతో కరేడు గ్రామంలో రంజాన్ తోఫా అందజేసినట్లు వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి అన్నారు. సోమవారం కరేడు గ్రామంలోని ముస్లిం కుటుంబాలు అందరికి రంజాన్ తోఫా కానుక అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ ముస్లింలకు చాలా ముఖ్యమైన పండుగ అని, ఈ పండుగ నాటి నుండి అల్లా దీవెనలు ప్రతి కుటుంబంపై ఉండాలని వారికి అంతా మంచి జరగాలని కోరారు. పండుగ రోజు అవసరం అయిన వస్తువులు మాంసం, సరుకులు అందజేసినట్లు తెలిపారు. కరేడు గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా అన్ని కుటుంబాలకు ప్రతి రంజాన్ రోజు అందిస్తున్నామని, తర్వాత కూడా ప్రతి సంవత్సరం వారికి అండగా ఉంటామని తెలిపారు. సుమారు 60 కుటుంబాలకు ఈ తోఫా అందించారు. ప్రతి పండుగకి గుర్తు పెట్టుకుని తమకు వస్తువులు అందిస్తున్న జాలిరెడ్డికి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరేడు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ మందలపు సుందరమ్మ, మాజీ సర్పంచ్ కొక్కిలగడ్డ కృష్ణారావు, షేక్ వలి, ఖాజా, పీతా రామకృష్ణ, రామనాథం, మాల్యాద్రి, మాకా జాలయ్య, నాయుడు ఏడుకొండలు, నాంచార్లు, బ్రహ్మేశ్వరరావు, తోట నరసింహం, శరభారెడ్డి, మహేందర్‌రెడ్డి, చాపల కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చందన అలంకారంలో ఆకట్టుకున్న గంగమ్మ తల్లి

**ఉదయగిరి, మార్చి 31, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం జలాశయం ఆవరణంలో వెలసి ఉన్న గంగమ్మ తల్లి ఆలయంలో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం అర్చకులు అమ్మవారిని చందనాలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సిద్దేశ్వర స్వామి ఆంజనేయస్వామి దత్తాత్రేయ స్వామి ఆలయాల్లో ఉగాది వేడుకలు నిర్వహించారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు





ఫోటోలు : నంద మాల్యాద్రి

## గిరినాయుడును కలిసిన నాయకులు




**అనంతసాగరం, మార్చి31, ప్రభాతవార్త:** మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ తాళ్ళూరి గిరి నాయుడు జన్మదిన వేడుకలకు మండల నాయకులు , పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు, గౌరవరం సర్పంచ్ శాఖమూరి సుబ్బా రావు, శాఖమూరి వెంకటేశ్వర్లు నాయుడులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పంచిపెట్టారు.

## నూతన వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసన



**అనుమసముద్రంపేట, మార్చి31, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డుకు సంబంధించి ప్రవేశపెట్టనున్న నూతన చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకిస్తూ సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా నమాజ్‌కు వెళ్ళేటప్పుడు నల్ల బ్యాడ్జీలు చేతులకు ధరించి తమ నిరసన తెలిపారు. నమాజ్ అనంతరం దర్గా మెయిన్ గేట్ ప్రధాన ద్వారా వద్ద భారీ ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రస్తుతమున్న వక్ఫ్ అధికారాలను తగ్గిస్తూ వక్ఫ్‌ట్రిబ్యునల్ సర్వే కమీషన్ ఆఫ్ వక్ఫ్ అధికారాలను నిర్వీర్యం చేస్తూ నూతన వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం యత్నిస్తుందని ఆచట్టం అమలయితే వక్ఫ్ ఆస్తులు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్ళి అన్యాక్రాంతమైపోతాయని తద్వారా ఆస్తుల కనుమరుగవుతాయని కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణబిల్లుపై తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ఉపసంహరించకపోతే పెద్ద ఎత్తున తమ నిరసన కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, యువకులు , పిల్లలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**అనుమసముద్రంపేట, మార్చి31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌రసూల్ స్వామివారి దర్గా ఆవరణలో ని మదీనా మసీదులో సోమవారం ముస్లింల పవిత్ర పండుగ ఈద్–ఉల్–ఫితర్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మత గురువులు ఇమామ్ ప్రత్యేక బయాన్ ఉపన్యాసం చేశారు. నమాజ్ తర్వాత ముస్లిం సోదరులు, పిల్లలు , పెద్దలు అందరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఆదేశాల మేరకు దర్గా ఇఒ షేక్ మహ్మద్ హుసేన్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. నమాజ్‌కు వచ్చే స్థానికులు భక్తుల కొరకు ప్రత్యేక షామీయానాలు ఏర్పాటు చేసి ఎండలు తీవ్రంగా ఉన్నందువలన కూలర్లు, ఫ్యాన్లు అమర్చారు. నమాజ్ అనంతరం మజ్జిగ, తాగునీరు, లస్సీ, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఎన్నడూ లేనివిధంగా వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేయడంతో నమాజ్‌కు వచ్చిన స్థానికులు దర్గాకు వచ్చే భక్తులు వక్ఫ్‌బోర్డు పనితీరును మెచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో దర్గా అకౌంటెంట్ ఖాజా హుసేన్, దర్గా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో ఎవరికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేశారు. స్థానిక ఎస్ఐ ఎ.సైదులు ఆదేశాల మేరకు ఎఎస్ఐ భాస్కర్‌రెడ్డి, విక్రమ్‌రావ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రేమ,దయ,సహనం, సంతోషాల కలయికే రంజాన్



**మర్రిపాడు, మార్చి31, ప్రభాతవార్త:** ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయికే రంజాన్ వేడుకలని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మర్రిపాడు, అల్లంపాడు, పల్లవోలు, చుంచులూరు, కదిరినేనిపల్లి, కృష్ణాపురం, నందవరం , చిలకపాడు తదితర గ్రామాల్లోని దర్గాల్లో పవిత్రమైన రంజాన్ ప్రార్థనలను నిర్వహించారు. ముస్లిం సోదరులు మసీదులో సామూహిక ప్రార్థనలకు వేదిక ఏర్పాటు చేసుకొని సకుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగ మానవులకుమార్గదర్శకం సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని జరుపుకొని మత సామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. వరుణదేవుడు కరుణించి చక్కగా వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని మత పెద్దలు ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రంజాన్ సందర్భంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు



**తోటపల్లిగూడూరు ,మార్చి31, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని అన్ని మసీదులలో ముస్లిమ్స్ రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు అందరూ కలిసి ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకుని ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు కౌగిలించుకొని సలాం చేసుకున్నారు. అయితే ముస్లిలందరూ 41 రోజులు అల్లా దీక్షలో ఉండి 30వ తేదీ సాయంత్రం 6గంటల 22 నిమిషలకు ఒక్కపొద్దులు చెల్లించుకుంటున్నారు. అయితే ఆదివారం రాత్రి 7గంటలకు నెలవంక కనిపించడంతో బాణా సంచా పేల్చి అల్లాహ్ అక్బర్ అంటూ ముస్లిం సోదరులు గ్రామ గ్రామాన వీధి వీధిన సందడి చేసి మండలంలోని మసీదులు అన్నింటికి ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ చేసి నమాజ్ చేసుకున్నారు.

## ముస్లిం సోదరుల హృదయ పలకరింపు ప్రార్థనలు



**విడవలూరు, మార్చి 31, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మసీద్ సెంటర్లో రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ ప్రార్థనలు వైభవంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు, ప్రార్థనలతో హృదయాలను శుద్ధి చేసుకుని అల్లాహ్ కరుణ అందరికీ ఉండాలని మత పెద్దలు ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఆప్యాయ హృదయ పలకరింపులు చేసుకున్నారు. అదేవిధంగా ముదివర్తి గ్రామంలో ఉన్న మసీదులో కూడా మత పెద్దల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు వైభవంగా జరిపారు.

## సాయినాధునికి విశేష అలంకరణ




**విడవలూరు, మార్చి 31, ప్రభాతవార్త :** విడవలూరు గ్రామంలో వెలసియున్న దత్త సాయి సాయిబాబాకు ఉగాది పండుగ వేడుకల్లో భాగంగా విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం గురుపూజ, పుణ్యాహ వాచనం, బాబా సహస్రనామార్చన, పూలంగి సేవ పూజా కార్యక్రమాలు అర్చకులు మధుస్వామి జరిపారు. రాత్రి స్వామివారిని పల్లకి ఉత్సవం అత్యంత వైభవంగా భక్తులు ఆలయ ఆవరణంలో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీ సాయిబాబా భజన బృందం వారిచే భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాలకు ఉభకర్తలుగా ఇంటూరు మల్లికార్జున్, మల్లేశ్వరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**వింజమూరు, మార్చి31, ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే తలంటి స్నానా లు చేసి నూతన వస్త్రాలు ధరించి అత్యంత భక్తిశ్రద్ధలతో స్థానిక బంగ్లా సెంటర్లోని ఈద్గా వద్దకు చేరుకున్నారు. ముస్లిం సోదరుల ందరూ ఒకరికిఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో ఈ పండుగను జరుపుకున్నారు. పవిత్ర గ్రంధం అయినా ఖురాన్ అనుసరించి 30 రోజులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి సోమవారం నెలవంక కనిపించడంతో దీక్షలను విరమించారు. ఈ రంజాన్ పండుగ సందేశాన్ని ప్రజలందరికి పంచాలని ఆ అల్లాహ్ ప్రార్ధనలు చేశారు. వస్తాదు సోదరులు ఉద్దేశించి ఖురాన్‌లోని సారాంశాన్ని ప్రార్ధన ద్వారా అందజేశారు. అందరూ అల్లాహ్ అక్బర్ అల్లాహు అక్బర్ అని అంటూ అల్లాను ప్రార్థించారు. కురాన్ గ్రంధం ప్రకారం తన సంపాదించిన సంపాదనలో కొంత మేర పేదసాధలకు దానధర్మాలు చేయాలని అందుచేత ఆ పేదలకు ధర్మాలు చేస్తూ వారి విధిని చక్కగా నిర్వర్తిస్తున్నారు. చక్కగా నిర్వర్తించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సమాజంగా కలిసిమెలిసి ప్రాంతంలో పాల్గొన్నారు. ఈద్గా ప్రాంతంలో వింజమూరు పరిసర ప్రాంతాల నుండి అనేక మంది ముస్లిం సోదరులు ప్రార్ధనలో పాల్గొన్నారు. బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకున్న ఈ పండుగ మరలా వచ్చే రంజాన్ కోసం ఎదురుచూస్తున్నారు. రంజాన్ మాసంలో పొందిన దైవభీతి శిక్షణ దయాగుణం సహనం సోదరభావం పరస్పర సహకార సామరస్య భావన ఒకరి కష్టాలలో ఒకరు పాలు పంచుకునే గుణం పరమత సహనం సర్వమానవ సమానత్వం లాంటి అనేక సదాచార సుగుణాలకు సంబంధించి నియమాల పాటిస్తూ సమాజంలో పేదరికం తొలగించే ప్రయత్నంలో ప్రతి ముస్లిం సోదరులు పాలు పంచుకుంటారు.

## సర్పంచ్ చొరువతో విద్యుత్ వెలుగులు



**వింజమూరు, మార్చి31, ప్రభాతవార్త :** ఎన్నో ఏళ్ల సమస్యకు సర్పంచ్ రొడ్డా వెంగమ్మ చొరువతో ఊటుకూరు మెయిన్ రోడ్డులో విద్యుత్ వెలుగులు విరాజిల్లుతున్నాయి. రాత్రి వేళలో బస్సు దిగిన ప్రయాణికులు చిమ్మ చీకట్లో సుమారు రెండు కిలో మీటర్లు ఊటుకూరు గ్రామంకు మరో కిలో మీటర్ తక్కెళ్ళపాడు గ్రామంకు వెళ్లాల్సిన పరిస్థితి. ప్రతినిత్యం ఆయా గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం వింజమూరు, కావలి, నెల్లూరు వెళ్లి తిరుగు స్వగ్రామంకు రాత్రి సమయంలో వస్తే భయం భయంతో గ్రామానికి చేరుకోవాల్సిన పరిస్థితి ఈ నేపధ్యంలో పంచాయతీ ప్రజలు పడుతున్న కష్టాలను బాధలను గమనించిన సర్పంచ్ వెంగమ్మ చొరువ తీసుకొని తన శ్రీవారు మాజీ ఎంపీటీసీ సభ్యులు రొడ్డా కొండయ్య సారధ్యంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు బిగించడం జరిగింది. ఏ సమయంలో ప్రయాణికులు బస్సు దిగిన విద్యుత్ వెలుగులో ఉన్నందున భయం లేకుండా గ్రామానికి రావచ్చని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఒక పక్క ఆంజనేయస్వామి దేవాలయం, మరో పక్క ఊటుకూరు ముఖద్వారం ఉన్నందువలన ఈ విద్యుత్ వెలుగులతో బహుముచ్చటగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనప్పటికి ఈ విద్యుత్ వెలుగులు అందరికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఊటుకూరు పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కావలి రెడ్‌క్రాస్ రవిప్రకాష్‌కు "దీపం ఉగాది పురస్కారం"



**కావలి, మార్చి31 ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి రాష్ట్రపాలకమండలి సభ్యులు, కావలిశాఖ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్ దీపం ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం భవనంలో ఫోటోగ్రఫి అకాడమి ఆఫ్ ఇండియా, జీఆర్‌కె పోలవరపు సాంస్కృతికసమితి, సుమతి అంతర్జాల తెలుగుమాసపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన దీపం ఉగాది పురస్కారాల ప్రధానోత్సవసభలో సామాజికసేవా విభాగంలో రవిప్రకాష్‌కి ఈ పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి డాక్టర్ కె.మన్మధరావు, మాజి పార్లమెంట్ సభ్యుడు గోకరాజు గంగరాజు, కేంద్రసాహిత్య అకాడమి అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మినారాయణల చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ చరిత్ర పరిశోధకులు కొంపల్లి సుందర్ మాట్లాడుతూ కావలి రెడ్‌క్రాస్ ద్వారా రక్తకేంద్రం, తలసేమియా ఆసుపత్రి, మరణానంతర సేవలు, యోగాశిక్షణకేంద్రం తదితర సేవలు అక్కడ అందుతున్నాయన్నారు. ప్రకృతి వైపరిత్య బాధితులకు 1999లో ఒడిస్సా సూపర్‌సైక్లోన్, 2001 గుజరాత్ భూకంపం, కర్నూలు, కేరళ, చెన్నై వరదలు, విశాఖపట్నం హుదూద్, శ్రీకాకుళం తిత్లి తుఫాన్ బాధితులకు విశేష సేవలందించిన కావలి రెడ్‌క్రాస్ బృందాలు నాయకత్వం వహించిన కావలి డాకారపు రవిప్రకాష్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో కృషిచేసిన 34 మంది తెలుగువారికి ఉగాది పురస్కారాలు అందచేశారు. కార్యక్రమ నిర్వాహకులుగా కమ్మా శ్రీనివాసులురెడ్డి, గోళ్ల నారాయణరావు, తదితరులు వ్యవహరించారు.

## రోడ్డు ప్రమాదంలో కొండా వెంకటసుబ్బయ్య మృతి

**కావలి, మార్చి31 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం మద్దూరుపాడు ఆర్‌కె దాబా సమీపంలో మద్దూరుపాడుకు చెందిన కొండా వెంకటసుబ్బయ్యను(68) గుర్తుతెలియని వాహనం సోమవారం ఉదయం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**చేజర్ల మార్చి 31 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో పలు గ్రామాలలో ముస్లీం సోదరులు సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల ఆదూరుపల్లి ,తిమ్మాయిపాలెం, చిత్తలూ రు,మాముడూరు గ్రామాలలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. నెల రోజులు ఉపవాసాల అనంతరం ముస్లీం సోదరులు రంజాన్‌ను ఆనందంగా జరుపుకున్నారు. దర్గా ,ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనలు అనంతరం ఒకరినికొరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలు పెద్దలు నూతన వస్త్రాలు దరించారు. పెద్ద ఎత్తున ధాన దర్మాలు చేశారు .ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు,ముస్లీం సోదరులు పాల్గోన్నారు.

## శ్రీ విశ్వనాదస్వామికి రుద్రాభిషేకం



**మనుబోలు మార్చి 31 ప్రభాతవార్త :** మనుబోలు మండలంలోని చెర్లోపల్లి రైల్వేగేట్ సమీపంలో వెలసి యున్న శ్రీ విశ్వనాధ స్వామి వారికి సోమవారం మహా న్యాస పూర్వక రుద్రాభిషేకం వివిధ రకాల సుగంధ ద్రవ్యా లతో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకం చేశారు. పెద్దఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గందళ్ళ కృష్ణయ్య, అన్నపూర్ణమ్మ వ్యవహారించారు.

## చలంచర్ల గ్రామనివాసి దానం అంకయ్యకు కళారత్న హంస అవార్డు



**కావలి, మార్చి31 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన దానం అంకయ్య కళారత్న బిరుదుతో పాటు హంస అవార్డు, 50వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఉగాది పురస్కారాల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్ చేతులమీదుగా దానం అంకయ్యకు బిరుదుతోపాటు అవార్డును, నగదుపారితోషికాన్ని అందుకున్నారు. 2025 తెలుగు సంవత్సరాది–విశ్వావసు ఉగాది పర్వదినాన వివిధ రంగాల్లోని నిష్ణాతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకరమైన అవార్డులను అందచేసింది. దానం అంకయ్య ప్రపంచంలోనే అతిపెద్దదైన శక్తివీరగాధ అంకమ్మకథ చెప్పగలిగిన ఏకైక వ్యక్తి. రోజుకు 3 గంటల చొప్పున 18 రాత్రులు మొత్తం 54 గంటలు సాగే ఈ కథను దాదాపు 70 సంవత్సరాలనుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలలో 15వేల ప్రదర్శనలు ఇచ్చి అందరి ప్రశంశలు అందుకున్నారు. కావలి మండల చలంచర్ల బావుటాను ఎగురవేసిన ఘనత దానంకు దక్కింది. ఈ కథాగానానికి తెలుగునెరవు సంస్థవారు అక్షరరూపం ఇచ్చి వీడియో రికార్డు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిశాఖ సంచాలకులు ఆర్.మల్లికార్జునరావు ఈ విషయాన్ని గుర్తించి దానం అంకయ్యకు ఈ పురస్కారాన్ని అందచేసేలా పాటుపడ్డారు. పద్మపురస్కారం, గిన్నిస్‌బుక్ రికార్డు నమోదులకు కృషిచేస్తామని ఆయన తెలిపారు. చలంచర్లకు చెందిన దానం అంకయ్యను ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ పివి.రత్నం, రెడ్‌క్రాస్ బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్‌లు అభినందించారు.

## రంజాన్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే



**కావలి, మార్చి31 ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సోమవారం పలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పట్టణంలోని రైల్వేరోడ్డు జామియామసీదు, వైకుంఠపురంలోని మదీనమసీదులో ముస్లిం సోదురులతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రేమ, కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినమన్నారు. అల్లా కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలనిఆయన ప్రార్ధించారు. ఎమ్మెల్యేముస్లిం సోదరులు సత్కరించారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**ముత్తుకూరు, మార్చి 31, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండల కేంద్రంలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ మైనారిటీ నాయకులు అబ్దుల్ షఫీ వుల్లా మాట్లాడు తూ ముస్లిం లు పవిత్రంగా భావించె రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాస దీక్షలకు అల్లా దీవెనలు పొందుతారని అన్నారు. రంజాన్ మాసం వరాలను దోచుకునే పవిత్ర మాసమని మత గురువు ముస్లిం సోదరులకు వివరించాడు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఆలింగం చేసుకుని ఎంతో ఆప్యాయతంగా అనురాగంగా మాట్లాడుకుంటారు. రంజాన్ వేడుకలను సంబరాలతో జరుపుకొని శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. అనంతరం ఈద్గా వద్ద నమాజ్ సౌకర్యాలు కల్పించిన సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డికి ముస్లింలందరు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో మహబూబ్ బాషా, ఫరీద్ బాబు, షేక్ కాలేషా,సయ్యద్ నవీద్ బాషా, జమీల్, జావీద్, ఫిరోజ్ మిగతా ముస్లింలు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ ప్రార్థన వేడుకలు



**కొడవలూరు, విడవలూరు, మార్చి 31, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మసీద్ మందిరంలో రంజాన్ వేడుకలు ముస్లిం మత పెద్దలు సమక్షంలో జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా అల్లాహ్ కరుణతో అందరినీ దీవించాలని మత పెద్దప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు, ప్రశాంతత లభించాలని దీవించారు. ప్రార్థనలతో హృదయాలను ఇది చేసుకోవాలని, విజయానికి మార్గం సుగంమ కావాలని ఆయన అభిలాషిం చారు. ముస్లిం సోదరులు ఆప్యాయంగా హృదయాలతో పలకరింపులు వైభవంగా జరుపుకున్నారు.

# మురికి కూపాలుగా మారిన జగనన్న లేఅవుట్లు





**తోటపల్లిగూడూరు, మార్చి31, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు మండలంలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగనన్న పేరుతో లేఅవుట్లు వేసి పేద ప్రజలకు పక్కాగృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చి లేఅవుట్లు నిర్మించారు. అయితే గత ప్రభుత్వంలో నియోజకవర్గం స్థాయి నుంచి మండల స్థాయి నాయకులు వరకు ప్రభుత్వ భూమి ప్రైవేటు భూములలో ఉన్న ధర కంటే 50 శాతం ఎక్కువ పెట్టి ప్రభుత్వానికి అమ్మి లేఅవుట్లు వేశారు. అయితే లేఅవుట్లు ఇప్పుడు మురికి కూపాలుగా మారి అక్కడ దోమ లు నివాసాలకు నిలయాలుగా మారి ఉదాహరణకు తోటపల్లిగూడూరు మండలం కోడూరు పంచాయతీల లోని మహాలక్ష్మీపురం సమీపంలో సుమారు 9 ఎకరాలలో జగనన్న పేరుతో లేఅవుట్‌ను అప్పటి సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అట్టహాసంగా లేఅవుట్‌ను ప్రారంభించారు. ప్రారంభించి రెండు సంవత్సరాలైన ఇప్పటి వరకు కనీసం ఆ లేఅవుట్‌లో ఒక్క ఇటుక రాయి కూడా పెట్టిన పాపాన పోలేదు అయితే ఆ లేఅవుట్ పక్కనే గురుకులం పాఠశాల ఉంది. ఆ పాఠశాలలో సుమారు 650 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆ పిల్లలు ఆ హాస్టల్లో వాడే వేస్ట్ వాటర్ అంతా ఎటు పోయే పరిస్థితి లేక అక్కడే నిలబడిపోయి ఉండడంతో దోమలకు నివాస స్థావరంగా మారింది.

ఈ జగనన్న లేఅవుట్ నరుకూరు కోడూరు బీచ్‌కు వెళ్లే రోడ్డుకు పక్కనే ఉండడంతో పిడి కండ్రిగ నుంచి మహాలక్ష్మీ పురం సెంటర్‌కు వెళ్లే వంకు ముక్కులు మూసుకుని కర్చీపులు కట్టుకుని పాఠశాల నుంచి వచ్చే వేస్ట్ వాటర్ అంతా ఇక్కడ నిలిచి పోవడంతో దుర్గంధమైన వాసన వస్తూ ఉండడంతో పాదచారులు ద్విచక్ర వాహనదారులు అందరూ ఆ రూట్లో వెళ్లేటప్పుడు తీవ్ర అసౌకర్యానికి గురై ఇబ్బం దులు పడుతున్నారు. అనునిత్యం ఇదే దారిన అధి.కారులు,నాయకులు తిరుగుతూనేఉన్నారు. ఏ ఒక్క రైనా ఈ జగనన్న లేఅవుట్‌పై దృష్టి సారించి ఈ దుర్గంధమైన వాసన లేకుండా చేసి ప్రజల ఆరోగ్యా లు కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## కొబ్బరి బోండాల వ్యర్థాలు.. నిర్లక్ష్యంతో అనర్థాలు



**కోవూరు, మార్చి 31 ప్రభాతవార్త** : ప్రస్తుతం వేసవి వచ్చిందంటే ఎటు చసినా కొబ్బరి బోండాల వ్యాపారం జోరుగా సాగుతోంది. అమ్మకాలు పూర్తయిన తర్వాత తాగేసిన బోండాలను రోడ్డుపైన , పంట కాలువల గట్లపై నిర్లక్ష్యంగా పోసి వెళ్లిపోతున్నారు. కోవూరు పట్టణ పరిధిలోని జాతీయ రహదారి, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వేగూరు కాలువ ప్రాంతంలో రహదారి సమీపంలో పంట కాలువల గట్లపై ఈ కొబ్బరి బోండాలను గుట్టలు గుట్టలుగా పోస్తున్నారు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహన చోదకులు చీకట్లో బోండాలపై ఎక్కించి అదుపు తప్పి పడిపోతున్నారు. దీంతో పాటు ఈ బోండాల వ్యర్థాలు కాలువల్లోకి చేరి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఈ ప్రాంతంలో ఉన్న కొబ్బరి బోండాల వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కనిగిరి రిజర్వాయర్ వద్ద నుండి వైభవంగా ముగ్గురమ్మల గ్రామోత్సవం



**బుచ్చి మార్చి 31 ప్రభాతవార** ఉగాది పర్వదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం కనిగిరి రిజర్వాయర్ వద్ద ఉన్న దుర్గా మల్లేశ్వరి శక్తి పీఠం శ్రీకనకదుర్గ పోలేరమ్మ చారిటబుల్ ట్రస్టు నేతృత్వంలో ముగ్గురమ్మల గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. దుర్గమ్మ,పోలేరమ్మ, గంగమ్మ ముగ్గురమ్మల గ్రామోత్సవం పీఠాదిపతులు కుమారస్వామి నేతృత్వంలో ఆలయం వద్ద నుండి బయలు దేరింది. ముంబాయి రహదారి గుండా ఈ గ్రామోత్సవం బయలు దేరి చెన్నూరురోడ్డు మీదుగా మలిదేవి వద్దకు చేరుకుంది. తిరిగి మరలా ఆలయం వద్దకు బయలు దేరింది.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ముగ్గురమ్మలను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కుమారస్వామి మాట్లాడుతు 12 వసంతాలు గా ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఈ ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం నిర్వహించింది. పుష్కరోత్సవం అని ఆయన స్వామి తెలిపారు.ముగ్గరమ్మల గ్రామోత్సవంలో అలంకారానికి పూలు దువ్వూరు గ్రామస్తులు తీసిచ్చినట్లు స్వామి తెలిపారు.ఈకార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## మంత్రి ఆనం ఆదేశాలతో మిని అంగన్‌వాడీ



**సంగం మార్చి 31 ప్రభాతవార్త** మా కాలనీలో అంగన్‌వాడీ పాఠశాల కావాలంటు ఇటీవల సంగం పర్యటనకు వచ్చిన మంత్రి ఆనం రామానారాయణరెడ్డికి పాత చెక్‌పోస్టు కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. వెంటనే మంత్రి ఆదేశించడంతో పిడి నిర్మలా దేవి కాలనీని సందర్శించి కాలనీలో మినీ అంగన్‌వాడీ పాఠశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆమె తెలిపారు. 1,2 తరగతుల విద్యార్థులు హైవే దాటి వెళ్ళకుండా ప్రీస్కూల్ ఏర్పాటు చేస్తామని డిప్యూటి డిఇఒ జానకిరామ్ తెలిపారు.

## నాట్యాలయ కార్యనిర్వాహకురాలు జమునకు ఉగాది పురస్కారం



**కావలి, మార్చి31 ప్రభాతవార్త** కావలికి చెందిన జయం కూచి పూడి నాట్యాలయ నిర్వాహకురాలు ఎం.జమున ఉగాది పుర స్కారాన్ని అందుకున్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా ప్రభుత్వ సాంస్కృతిక మండలివారు నిర్వహించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌ల చేతులమీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కావలికి చెందిన జయం కూచిపూడి నాట్యాలయ విద్యార్థినులు కూచిపూడి నాట్యంతో సాంస్కృతి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులకు కూడా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు బహుమతులు అందచేశారు.

## ఈద్గాలో ఇంతియాజ్ ప్రత్యేక ప్రార్థనలు



**నెల్లూరు,మార్చి 31 ప్రభాతవార్త విద్య** : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని స్థానిక నవాబుపేట నజీర్ తోట ఈద్గాను అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ, మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ హాజీ. షేక్ ఇంతియాజ్ సందర్శించి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఈద్గా వద్ద రంజాన్ నమాజ్ ప్రార్థనలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అల్లా దయవల్ల నెల్లూరు ప్రజలతో పాటుగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ముస్లిం సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరు రంజాన్ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఈద్గా కమీటి మెంబర్స్ ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అలీ,ఖాసీం,భాషు,వాసిఫ్,అహ్మద్,గౌసెమోహిద్దీన్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

## అత్యంత భక్తి శ్రద్దల నడుమ రంజాన్ వేడుకలు





**బుచ్చి మార్చి 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం మండలంలో ముస్లీం సోదరులు రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. ఉదయం నుండి మసీదుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ముస్లీంలు సాంప్రదాయ దుస్తులు ధరించి మసీదులు వద్ద ప్రార్దనలు చేశారు. బుచ్చి పట్టణంలోని ఖాజనగర్‌లో,కొత్తబస్టాండ్ సెంటర్‌లో పెద్దఎత్తున తరలి వచ్చి నమాజ్ చేశారు. ఇమామ్ అహ్మద్ రజా రంజాన్ సందేశాన్ని సోదరులకు వివరించారు. ముస్లీం సోదరులు రంజాన్ సందేశాన్ని ఆసక్తికరంగా ఆలకించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్దఎత్తున ధాన ధర్మాలు తెలియజేశారు. రంజాన్ నెలలో ఒక్క రూపాయి దానం చేస్తే 70 రూపాయాలు దానం చేసిన పుణ్యం లభిస్తుందని అన్నారు. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న వారికి సాయం అందిస్తే వారు కూడా పండుగను సంతోషంగా జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ మాసంలో ప్రార్దనలు,ధానధర్మలు చేయడంవల్ల మనం చేసినపాపాలు కొంతమేర తొలుగుతాయని అన్నారు. అల్లా ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్దనలు చేశారు.

## చెన్నూరు గ్రామ సమస్యలను తెలుసుకున్న మాలేపాటి



**దగదర్తి, మార్చి31, ప్రభాతవార్త** దగదర్తి మండలం చెన్నూరు గ్రామ సమస్యలపై మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు అక్కడి వారితో సమావేశమయ్యారు. చెన్నూరు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వీరితో పాటు నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ నేతలు పందల రమణమ్మ, నిజాం అంకబాబు, సీహెచ్ సీనయ్య, మర్లపాటి కృష్ణయ్య, అద్దంకి రమణయ్య, గుంటూరు రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చెన్నూరు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### - సర్వమత ఐకమత్యం, సద్భావన, సర్వమానవ సమతకు ప్రతీక రంజాన్ పర్వదినం



ఉదయగిరి, మార్చి31, ప్రభాతవార్త పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం అంతా ముస్లిం సోదరులందరూ నెల రోజుల పాటు నియమ నిష్టలతో, కఠోర ఉపవాస దీక్షలతో అల్లాహ్ ను ఆరాదిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం గొప్ప విషయం. అల్లాహ్ రక్షణ, కరుణ పొందుటకు రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ పేద, ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్న దానిలో ఎంతో కొంత సాయం చేస్తూ సేవా దృక్పథాన్ని చాటుతూ ఈ పండుగను జరుపుకుంటారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ మాస విశిష్టత, సర్వమత ఐకమత్యానికి సద్భావన, సర్వమానవ సమతకు ముస్లిం సోదరులు ప్రతీకగా నిలుస్తారు. ఈ రంజాన్ పర్వదినం ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలని, అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరూ ఐక్యమత్యంతో, కులమతాలకు అతీతంగా సోదరభావాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## రంజాన్ సందర్భంగా మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు



కోవూరు, మార్చి 31 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రధాన మసీదుల వద్ద రంజాన్ పర్వదిన సందర్భంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఈద్గా ప్రాంతంలో జరుగుతున్న రంజాన్ వేడుకలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి పర్వదినాలను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ మత సామరస్యం కలిగి ఉండి ఇటువంటి కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు.

## సంగంలో వేడుకగా రంజాన్ వేడుకలు



**సంగం మార్చి 31 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేకంగా ప్రార్దనలు నిర్వహించారు. నెల రోజులు ఉపవాసులు ఉండి నెలవంకను చూసి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ప్రత్యేకంగాప్రార్దనలు నిర్వహించారు.మత పెద్దలు రంజాన్ పర్వదినం యొక్క విశిష్టత గురించి వివరించారు. ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్దఎత్తున ధాన దర్మలు నిర్వహించారు. జెండాదిబ్బ,దువ్వూరు, సిద్దీపురం, తరుణవాయి, తదితర గ్రామాలలో రంజాన్‌పర్వదినాన్ని ముస్లీంలుపెద్దఎత్తున జరుపుకున్నారు.దానధర్మలు నిర్వహించారు.

## కావలి పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది



**కావలి, మార్చి31 ప్రభాతవార్త** కావలి ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందబోతుందని, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణ సినిమాహాల్‌రోడ్డులో రాత్రి జరిగిన గంగమ్మ తిరునాళ్ల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో కావలి శరవేగంగా అభివృద్ధి చెందబోతుందన్నారు. బ్రహ్మంగారు చెప్పినట్లు కావలి కనకపట్నం కాబోతుందన్నారు. ఎన్నోయేళ్లుగా రాకపోకలకు ఇబ్బంది పడుతున్న పెద్దపవనిరోడ్డులో అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటుచేయబోతున్నట్లు తెలిపారు. అలాగే అన్ని ఉత్సవాలకు వేదికగా ఉండే ఈ ప్రాంతంలో మొత్తం సిమెంటురోడ్డు ఏర్పాటుచేసేందుకు 50 లక్షలు నిధులు మంజూరుచేసి రోడ్డును పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు వినోదాన్ని అందించడం కోసం తిరునాళ్ల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## కావలిలో ఘనంగా జరిగిన రంజాన్ పండుగ



**కావలి, మార్చి31 ప్రభాతవార్త** కావలి ప్రాంతంలో ముస్లింలు సోమవారం రంజాన్ పండుగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పలు మసీదుల్లో, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని అహ్లేహదీస్ జమాత్‌వారు మహేంద్రా లేఅవుట్‌లో, వైకుంఠపురం మదీనా మసీదు, కసాయివీధిలోని అక్సా మసీదు, రైల్వేరోడ్డులోని జామియా మసీదు, కచ్చేరిమిట్టలోని నూర్ మసీదు, బుడమగుంట గేటు వద్దగల మహమ్మదీయ మసీదు, గోరింకపాలెం ఉమర్ మసీదు, తుఫాన్‌నగర్‌లోని ఈద్గా మైదానంలో, ఉత్తరంపేట జండాచెట్టువద్ద గల అహ్లెసున్నత్ జమాత్ మసీదులో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు ముస్లింలు జరుపుకున్నారు.

## స్వంభూలింగేశ్వర స్వామికి పూజలు



**విడవలూరు, మార్చి31, ప్రభాతవార్త** మండల కేంద్రం యలగాలమ్మ గుంట పరిధిలో వెలసియున్న శ్రీ శాంభవి సహిత స్వభూలింగేశ్వరస్వామి సోమవారం సందర్భంగా విశేష పూజ నిర్వహించారు. స్వామివారికి ఉదయం తైలాభిషేకం, పాలాభిషేకం పూలఅలంకరణ అలంకరించడంతో స్వామివారు భక్తులకు పరమేశ్వర రూపంలో దర్శనమిచ్చారు. భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు, భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా సేవకులు వ్యవహరించారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి బంగారు నెక్లెస్ బహుకరణ



**బుచ్చి మార్చి 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లి కార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారికి సుమారు 11 గ్రాములు విలువైన బంగారు నెక్లెస్ భక్తితో శ్రీకాళహస్తికి చెందిన వి.మీనాక్షి సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి దాతల గోత్రనామాలతో శ్రీమల్లికార్జునస్వామి వారికి, కామాక్షితాయి అమ్మ వారికి సహస్రనామార్చన పూజ,శ్రీకామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ, లక్ష్మీగణపతి స్వామి వారికి, శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారికి అష్టోత్తరశతనామార్చన పూజలు నిర్వహించారు, వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నెల్లూరులో ఘనంగా రంజాన్ వేడుకలు

### - జిల్లా వ్యాప్తంగా ఈద్గాలలో పండగ వాతావరణం



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 31, ప్రభాతవార్త** : నెల్లూరు నగరంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బారాషాహీద్ దర్గాలో రంజాన్ ప్రార్థనలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అబ్దుల్ జలీల్ ,సయ్యద్ సమీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రార్థ నలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయంగా కౌగిలించుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనం తరం అబ్దుల్ అజీజ్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లా డుతూ ప్రతి కుటుం బంలో వెలుగులు నిండా లని, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల సంక్షే మం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తు న్నారన్నారు.

